


# ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**కోదాడ జూన్28(నవభూమి ప్రతినిధి)**ఉపాధి హామీ పనుల్లో నిర్లక్ష్యం వ్యవహరిస్తే చర్యలు తప్పవు అని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వివి అప్పారావు, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శిరీష అన్నారు. శనివారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయం నందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక లో వారు మాట్లాడారు. ప్రజా వేదికలో గ్రామాల వారీగా కూలీలకు చెల్లించిన వేతనాలు సక్రమంగా అందినట్లు తెలిపారు. 15వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ 16 గ్రామపంచాయతీలకు సంబంధించిన 01 ఏప్రిల్ 2024 నుండీ 31 మార్చి 2025 వరకు 677 పనులు 54668883 రూపాయలు కాగా, కూలీల వేతనాలు 51643812 రూపాయలు, సామాగ్రి 3025071, ఫారెస్ట్ 375207, పంచాయతీరాజ్ 69 పనులకు 21640260 ఖర్చులు అయినాయి అని తెలిపారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సామాజిక తనిఖీ ఈ నెల 16వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరిగింది అన్నారు. గ్రామానికి సంబంధించిన ఉపాధి హామీ సిబ్బందిని కార్యదర్శిని వారు చేసిన పొరపాటు లను తెలియజేశారు. కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరించడం వలన వారికి 5000 రూపాయలు పెనాల్టీ 145701 రూపాయలు రికవరీకి ఆదేశించడం జరిగింది అన్నారు. మస్టర్ లలో సంతకాలు లేక నిర్లక్ష్యం వ్యవహరించిన సిబ్బందిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వివి రామచంద్రరావు, ఎం పి ఓ పాండురంగన్న, ఏఈ రాము, అంబుడ్స్ మాన్ లచ్చిరాం నాయక్, డివివో పద్మనాభరావు, ఆశా, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## హలో కళాకారుడా..చలో పాలమూరు పాటల పల్లకి గోడ పత్రిక విడుదల చేసిన రవీందర్ రెడ్డి,ఎత్తం కృష్ణయ్య



**వీపనగండ్ల, జూన్ 29 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలో మహనీయుల విగ్రహాల దగ్గర హలో కళాకారుడా చలో పాలమూరు గోడపత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, రైతు బంధు సమితి సమన్వయ మాజీ అధ్యక్షుడు ఎత్తం కృష్ణయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీనియర్ కళాకారులు మీసాల రాము మాట్లాడుతూ,,, ప్రభుత్వం కళాకారులను ఆదుకొని వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నేడు జరిగే పాటల పల్లకి కార్యక్రమం స్నేర్నిల్ల కిషోర్ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాము నాగులు, దప్పు నాగరాజు, మీసాల రాజశేఖర్, దయ్యపు.వర్మ, మీసాల పాల్, గంగులు, సీనియర్ కోలాట కళాకారుడు పాము పెంటయ్య, వీధి నాటక కళాకారుడు బాలీశ్వరయ్య, సిపిఎం గ్రామ నాయకులు జక్కుల ఆశన్న తదితరులు పాల్గొన్నారు

## రైతులకు విత్తనాల పంపిణీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే



**పాలకుర్తి నవభూమి జూన్ 28** జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అందజేస్తున్న చిరు సంచులు విత్తనాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశశ్వినిరెడ్డి మాట్లాడుతూ..రైతులు నాణ్యమైన విత్తనాలను సకాలంలో పొందాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని,ఇందుకోసం ప్రతి మండలంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎప్పటికప్పుడు వివిధ పథకాల ద్వారా మద్దతు అందిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల వ్యవసాయ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యదర్శికి ఘనసన్మానం



**రామకృష్ణాపూర్-నవభూమి** సిపిఐ జిల్లా కార్యదర్శిగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయిన రామడుగు లక్ష్మణ్ కు శనివారం సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా మహాసభలో చేసిన తీర్మానాలను పార్టీ ప్రజా సంఘాల నిర్మాణానికి స్థానిక సమస్యలకు పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ పై సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు,పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్,నక్క వెంకటస్వామి,వనం సత్యనారాయణ, కాదండి సాంబయ్య, మామిడి గోపీ,మహిళ సమాఖ్య పట్టణ కార్యదర్శి గాజుల మణెమ్మ, సిపిఐ పార్టీ నాయకులు మదాసు శంకర్,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వంత గూటికి చేరిన చిదినపల్లి మాజీ సర్పంచ్



**కాటారం,జూన్ 28 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలంలోని చిదినపల్లి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అంతర్గాం రాజమొగిలి శనివారం రోజున కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు.మంత్రి శ్రీధర్ బాబు మాజీ సర్పంచ్ రాజమొగిలి కి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీ లోకి ఆహ్వానించాడు.ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అంతర్గాం రాజమొగిలి మాట్లాడుతూ.. నేను మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ లో కార్యకర్తగా కొనసాగానని,మద్యలో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక వారి మాటలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ లో చేరి,చిధినపల్లి గ్రామ సర్పంచ్ గా ఐదు సంవత్సరాలు చేసినట్లు తెలిపాడు.బిఆర్ఎస్ పార్టీ లో గుర్తింపు లేదని,ఆ పార్టీ సిద్ధాంతాలు నచ్చక ఈ రోజు కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు తెలిపాడు. చిధినపల్లి గ్రామ పంచాయతీ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి చేస్తానని తెలియ జేశాడు.రాబోవు స్థానిక ఎలక్షన్ లో చిదినపల్లి, ప్రతాపగిరి గ్రామ పంచాయతీ లు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నాడు.

# బీజేపీలో చేరిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు



**కాటారం,జూన్ 28 నవభూమి ప్రతినిధి:**కాటారం మండలం ఆదివారం పేట గ్రామ పంచాయతీ పరిధిలోని పరికిపల్లే కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ముల్కల శ్రీనివాస్ శనివారం రోజున బీజేపీ పార్టీ లో చేరాడు.బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్లా నారాయణ రెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించాడు.ఈ సందర్భంగా ముల్కల శ్రీనివాస్ మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే పరిస్థితి లేదని,దేశంలో నరేంద్ర మోడీ పరిపాలన నచ్చి బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షతుడు నయి బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్ కుమార్,బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి ల ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ లో చేరినట్లు తెలిపాడు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు చల్ల నారాయణ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ లు,66 హామీలు,420 మోసపూరిత వాగ్దానాలతో అధికారం లోకి వచ్చారని,హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయింది అని అన్నాడు.ఐటీ పరిశ్రమల శాఖ మంత్రిగా,మంథని శాసనసభ్యులు గా ఉండి కూడా తన స్వంత మండలంలో ఒక పరిశ్రమ కూడా యువత కోసం ఏర్పాటు చేయ లేదని,ఒకే కుటుంబం అధికారం,పదవులు అనుభ విస్తున్నారని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నాడు.స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ తప్ప కుండా అత్యధిక స్థానాలు కాటారం మండలంలో గెలుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి,జిల్లాకౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి,జిల్లా నాయకులు డాక్టర్.రఫీ,జిల్లెల శ్రీశైలం యాదవ్,ఎరుకల రాజయ్య,బండి రమేష్,అంజి,చల్ల రాజేశం తదితరులు పాల్గొన్నారు.

### ఠాగూర్ సొదే కర్‌లో పనిచేస్తున్న బీడీ కార్మికులకు రావలసిన

# ఆరు నెల వేతనాలు వెంటనే అందించాలి




**సిరిసిల్ల జూన్ 28 నవభూమి బ్యూరో** లేనిపక్షంలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేస్తాము బీడీ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షులు ముశం రమేష్ బివై నగర్ అమృత్ లాల్ శుక్ల కార్మిక భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో . బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ము శం రమేష్ మాట్లాడుతూ ఠాగూర్ సొదే కర్ బి డి కంపెనీ యజమాన్యం కార్మికులకు నెల నెల వేతనాలు ఇవ్వకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నది గత ఆరు మాసాల నుండి కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదు ఈరోజు కూలి వస్తే ఆ రోజు పూట గడిచే కార్మికులకు ఆరు నెలల నుండి వేతనాలు యజమానికి ఇవ్వకపోవడం దుర్మార్గమైన చర్య పనిచేసిన అప్పులు చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి వచ్చింది చేసిన అప్పుకు మిత్తి కట్టలేక అప్పులు తెంపలేక తీవ్ర ఇబ్బందిలకు గురవుతున్నారు దీనికి తోడు కార్మికులను విపరీతంగా శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారు కంపెనీ సెంటర్ల కిరాయిలు కూడా కార్మికుల కూలి నుండి వసూలు చేయడం జరుగుతుంది ఇలాంటి చర్యలను బీడీ యజమాన్యం మానుకోవాలని వెంటనే కార్మికులకు రావలసిన ఆరు నెలల వేతనం మొత్తం అందించాలని లేనిపక్షంలో హైదరాబాద్ లేబర్ కమిషనర్ గారికి ఫిర్యాదు చేస్తామని కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు ఈ సమావేశంలో బీడీ జిల్లా నాయకులు సూరం పద్మ శ్రీరాముల రమేష్ చంద్ర జిందం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు

### పదవతరగతిలో 550 మార్కులతో

# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

- ఆరోగ్యవంతంతోనే చదువుపై మరింత శ్రద్ధ పెరుగుతుంది
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్





**జనగామ నవభూమి ప్రతినిధి జూన్(28)** పదవ తరగతిలో 550 మార్కులతో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ సూచించారు.శనివారం లింగాల గణపురం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, తెలంగాణ మోడల్ స్కూల్స్ లను సందర్శించి నిర్వహణ తీరును పర్యవేక్షిస్తూ అధికారికారులను సమీక్షించారు.కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి వారితో కలసి నేలపై కూర్చోని భోజనం చేశారు. ఈసందర్భంగా మెనూపైవిద్యార్థులఇష్టఇష్టాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కుందారం పాఠశాలకు చెందిన విద్యార్థిని కేజీబీవీలో విద్య ఎంతో బాగుందని తెలుసుకొని ఆరవ తరగతిలో చేరడం జరిగిందని కలెక్టర్కు వివరించారు.విద్య బాగుందా?భోజనంబాగుందా? అన్న ప్రశ్నకి విద్యార్థులు సమాధానం ఇస్తూ ఇక్కడ విద్య చాలా బావుందని తెలుసుకుని చేరామని,విద్యతో పాటు వసతి సౌకర్యం భోజనం కూడా బాగుందని చెప్పారు.విద్యార్థులు తృప్తిగా భోజనం చేయాలంటే ప్రతిరోజుకూరగాయలుమారుస్తూ, వారు ఎక్కువగా ఇష్టపడే కూర గాయల్ని వండించాలని నిర్వా హకులకు కలెక్టర్ సూచించారు.స్టోర్ రూమ్ను తనిఖీ చేసి కోడి గుడ్ల బరువును పరిశీలించారు. అదేవిధంగా పల్లీల నాణ్యత ఆయిల్ ప్యాకెట్ తయారితేదీలను పరిశీలిస్తూ వస్తువులనుదిగుమతి చేసుకున్నప్పుడు పరిశీలించి తీసుకోవాలని తెలియజెప్పారు.ఫైర్ య%శీ%త్రాలపై ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులకు కూడా శిక్షణ ఇవ్వాలన్నారు.తదనంతరం మోడల్ స్కూల్ను కలెక్టర్ సందర్శించి విద్యార్థులతో కలసి మాట్లాడారు.విద్యార్థుల అభిప్రాయాలను తెలుసుకుంటూవిద్య ఉపాధి మార్గంగా ఉండేలా ఎంపిక చేసుకునేలా ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు విద్యార్థులకు ఇస్తున్న సైన్స్ బోధనను పరిశీలిస్తూ అనుమానాలను నివృత్తి పరచు కోవాలని తద్వారా విద్యపై పట్టు సాధించవచ్చునన్నారు. కూతురు సదానందంను ఇదే స్కూల్లో చేర్పించానని ఉపాధ్యాయులు తెలియపరచగా వారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు.మోడల్ స్కూల్ ఆవరణ ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలనిసూచించారు. ఈకార్యక్రమంలో,జిల్లా విద్యా శాఖాధికారి బోజన్న,తాహశీల్దార్ రవీందర్ కేజీబీవీ ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మోడల్ స్కూల్ ఇన్చార్జి సుధాకర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణకు ఏర్పాట్లు చేపట్టాలి
- నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి









**జనగామ నవభూమి ప్రతినిధి జూన్(28)**వైద్య పరంగా ఏటువంటి లేకుండా చూడాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ సర్వే.సంగీత సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం జాతీయ మెడికల్ కమిషన్ మార్గదర్శకాల మేరకు జిల్లాకు విచ్చేసిన వైద్య, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ సర్వే సంగీత సత్యనారాయణ ఎం.సి.హెచ్తో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్,అదనపుకలెక్టర్(స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్లతో కలిసి సంబంధిత వైద్య,ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు.జిల్లాలోనివైద్యసేవలనిర్వహణను ఆడిగితెలుసుకున్నారు.అదే విధంగా మెడికల్ కళాశాల తరగతుల నిర్వహణ మెడికల్ కళాశాల నిర్మాణపు పనులతో పాటు వైద్య విద్య అభ్యసిస్తున్న విద్యార్థుల వసతుల కల్పనను అడిగి తెలుసుకున్నారు.ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూ, వైద్య సేవలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యామ్నాయఏర్పాట్లు చేపట్టి మెడికల్ కళాశాల తరగతులు నిర్వహించాలన్నారు.అనంతరం మెడికల్ కళాశాలను సందర్శించి మ్యాప్ను పరిశీలించారు.నిర్మాణ పనులను వేగవంతం చేయాలనిఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమంలోమెడికల్కళాశాల నోడల్ అధికారి మోహన్ దాస్, మెడికల్ ప్రిన్సిపల్ గోపాల్ రావు, జిల్లావైద్యశాఖధికారి మల్లిఖార్జున రావు, ఇంజనీరింగ్ అధికారులు ప్రసాద్,శ్రీధర్రెడ్డి,డిఈలురాజేందర్, రాజశేఖర్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లిలో 'దర్తి అబా అభియాన్' పై అవగాహన

### అవగాహన కల్పించిన పంచాయతీ కార్యదర్శి రాకేష్



**కాటారం,జూన్ 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో 'ధర్తి అబా అభియాన్' కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ శనివారం రోజున గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాడు.ఈ సందర్భంగా వివరిస్తూ రేషన్ కార్డు,ఆధార్ కార్డు, కిసాన్ క్రెడిట్ కార్డు,పీఎం కిసాన్,కులం,ఆదాయం ధృవీకరణ పత్రాల లాంటి అన్ని సర్టిఫికెట్ ల అప్డేట్ కొరకు స్టయిచూరేషన్ పాయింట్ లో అందించాలని తెలియజేశాడు.అదే విధంగా వాటర్ షెడ్ కంపొండెంట్ కింద 26 రకాల వ్యవసాయ పని ముట్లు 75% సబ్సిడీ, 20% బెనిఫిషరీ కంట్రిబ్యూషన్ కింద డిడి కట్టాలని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకంతో పాటు పిఎస్ఐ అప్లికేషన్ ఫామ్ మరియు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అవసరం అని వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ పాలక వర్గ సభ్యులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన ట్రాక్టర్స్ అసోసియేషన్ ఓనర్లు



**మహాముత్తారం జూన్28 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలో ఇటీవల మంతెన రంజిత్ మరణించగా మహాముత్తారం ట్రాక్టర్స్ అసోసియేషన్ ఓనర్లు వారి కుటుంబాన్ని పరామర్శించి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. తమ తోటి ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేస్తున్న మంతెన రాజబాబు కుమారుడు రంజిత్ మరణించడం పట్ల ట్రాక్టర్ ఓనర్లంతా బాధను వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాడెం ప్రసాద్, భూక్య రాజు నాయక్, మంతెన శంకర్, కావేటి రవీందర్, మురుకుట్ల సంతోష్, కొండ నితిన్, భూక్య శ్రీను, రామిల్ల అశోక్, గడ్డం గణపతి, గాంద్ర శ్రావణ్, ముక్కెర గోపి, మండల లక్ష్మణ్, చల్లూరి శంకర్, ముల్కల ఓదెలు, దుర్గం రాజబాబు, కొత్తపల్లి రాజబాబు, మాడెం స్వామి, కొండ రామచందర్ పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**మహాముత్తారం జూన్ 28 నవభూమి:** మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి చెందిన పిల్లి లక్ష్మీ ఇటీవల మరణించగా స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెలమరెడ్డి అనిల్ రెడ్డి, మీనాజీపేట బీఆర్ఎస్ నాయకులు బండి గణేష్, మూడేత్తుల రవి, కొండి రాజు, సారయ్య, శేఖర్, సురేందర్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులకు రుణమాఫీని వెంటనే అందించాలి

### చేనేత జన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు కర్నాటి పురుషోత్తం

**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 28** చేనేత కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీని వెంటనే అందించే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా చేనేత జన సమాఖ్య అధ్యక్షులు కర్నాటి పురుషోత్తం డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా చేనేత జౌళి కార్యాలయంలో జిల్లా ఏడి శ్రీనివాస్ కు చేనేత సమస్యలను పరిష్కరించాలని కమిటీ సభ్యులతో కలిసి ఆయనవినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన ప్రభుత్వ ఏర్పడి ఒకటిన్నర సంవత్సరాల అవుతున్న చేనేత పరిశ్రమలో ఉన్న సమస్యలు ఇప్పటివరకు పరిష్కారం రావడంలేదని ఆయన అన్నారు. ఇప్పటికి ఎంతోమంది చేనేత కార్మికులకు జియో ట్యాగ్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అర్హత కలిగిన ప్రతి చేనేత కార్మికుడికి వెంటనే జియోట్యాగ్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. గతంలో మాదిరిగా నూలుపై 40 శాతం సబ్సిడీని వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీరితోపాటు గౌరవ అధ్యక్షులు వేషాల మురళి, ఉపాధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, మిరియాల నాగార్జున ప్రధాన కార్యదర్శి ఆటిపాముల మహేందర్, సహాయ కార్యదర్శి ఈపూరి విష్ణు, చేనేత నాయకులు గజ్జల రామకృష్ణ, వడ్డేపల్లి విష్ణు,రాములు పాల్గొన్నారు.



# క్రమశిక్షణ,నిబద్ధతతో ప్రజల మన్ననలను పొందేలా పని చేయాలి

సిరిసిల్ల జూన్ 28 నవభూమి బ్యూరో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్.,ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తు నిత్య జీవనంలో వాకింగ్ , వ్యాయామం భాగం చేసుకోవాలి జిల్లా పోలీస్ కార్యాలయ అవరణలోని పరేడ్ మైదానంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ ,సివిల్ పోలీస్ సిబ్బంది,హెూమ్ గార్డ్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది.ఈ పరేడ్ కి జిల్లా ఎస్పీ హాజరై గౌరవ వందనం స్వీకరించరు..అనంతరం సిబ్బంది ప్రదర్శించిన ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్, ట్రాఫిక్ డ్రిల్,సిబ్బంది ప్రదర్శనని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పోలీస్ అధికారులు, సిబ్బంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్రతిరోజు ఉదయాన్నే కనీసం ఒక అరగంట వ్యాయామం,నడక ఏదో ఒకటి చేయాలని,సాధ్యమైనంత వరకు బయట ఆహారం తినడం మానివేయాలన్నారు.రెగ్యులర్ గా హెల్త్ చెకప్ చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.వీక్లీ పరేడ్ వల్ల సిబ్బందికి క్రమశిక్షణ,యూనిటీగా ఉండడం, ఫిజికల్ ఫిట్నెస్ కి ఉపయోగపడుతుందన్నారు.క్రమశిక్షణతో డ్యూటీలు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందేలాగా పనిచేస్తూ పోలీస్ శాఖకి, జిల్లాకి మంచి పేరు తెచ్చేలాగా పని చేయాలని అన్నారు.సిబ్బందికి ఏదైనా సమస్య వుంటే ఎప్పుడైనా తనను కలుసుకొని తమ సమస్యను తెలియజేసుకోవచ్చని అన్నారు.ఈ పరేడ్ లో అదనపు ఎస్పీ చంద్రయ్య,ఆర్.ఐ లు రమేష్, మధుకర్, యాదగిరి,సి.ఐ లు కృష్ణ, మొగిలి, మధుకర్, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, వినిత రెడ్డి, జునైద్, శ్రవణ్ యాదవ్,ఆర్ముడ్ సిబ్బంది, సివిల్ సిబ్బంది,హెూమ్ గార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.



## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే





**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి జూన్ 28** పురపాలక కేంద్రంలో శనివారం స్థానిక కృష్ణవేణి పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలకు వచ్చిన విద్యార్థులకు స్వాగతం శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ వంగూరి పాండు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, విలువైన అధ్యాపకులతో కృష్ణవేణి పాఠశాల మండలంలో ఉన్నత స్థానాలు సాధిస్తుందని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు కృష్ణవేణి పాఠశాల కృషి చేస్తుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక సేవలో విద్యార్థులు నృత్యాలు ఆకట్టుకున్న. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వంగూరి స్వాతి అధ్యాపకులు గౌస్ పాషా, లావణ్య, నవీన్, సంధ్యారాణి, తదితరులు పాల్గొన్నారు.

## రంజిత్,రామకృష్ణలను సత్కరించిన అయ్యప్ప భక్తులు



**కాటారం,జూన్ 28 నవభూమి ప్రతినిధి:**కాటారం డివిజన్ పరిధిలోని కాటారం,మహదేవపూర్, మలహార్ రావు,మహాముత్తారం,పలిమెల మండలాల ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన అయ్యప్ప స్వామి భక్తుడు వి 6 రిపోర్టర్ పెండ్యాల రంజిత్ కుమార్ ను,అలాగే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన రామకృష్ణ మెడికల్ స్టోర్ అధినేత పీచర రామకృష్ణారావు లను అయ్యప్ప స్వామి భక్తులు శనివారం రోజున గారెపల్లి లోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో శుభాకాంక్షలు తెలుపుతూ,శాలువా తో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బచ్చు అశోక్ గుప్తా,ఆలయ చైర్మన్ బచ్చు ప్రకాష్,ఆలయ అర్చకులు గండూరి భాను ప్రసాద్ శర్మ,మంథని నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీమల సందీప్,గురు స్వాములు మద్ది నవీన్, పసుల రాంచందర్,కామిడి వెంకట్ రెడ్డి,లక్కాకుల సంజీవరావు,బొల్లం రాజబాబు,ఉప్పల గోవర్ధన్, వెన్నపురెడ్డి సురేష్ రెడ్డి,దారం నంద కిషోర్,రత్న చిన్న సమ్మిరెడ్డి,మేర నవీన్,అల్లాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు కాళేశ్వరం విద్యార్థిని ఎంపిక



**మహదేవపూర్, జూన్ 28 నవభూమి** స్పోర్ట్స్ స్కూల్స్ ప్రవేశం కోసం మహాదేవపూర్ మండలం కాళేశ్వరం ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థిని రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొనేందుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటి శ్యామ్ తెలిపారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొని జిల్లాలో రెండవ స్థానంలో నిలిచిన కాళేశ్వరంకి చెందిన విద్యార్థిని కోల శాన్వి తదుపరి పోటీలకు ఎంపికైనారు. జూలై ఒకటి నుండి హైదరాబాద్ హకింపేట్ లో స్పోర్ట్స్ స్కూల్స్ పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. మారుమూల గ్రామానికి చెందిన బాలిక రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ పోటీల్లో పాల్గొనేందుకు ఎంపిక కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు అభినందించారు. స్పోర్ట్స్ స్కూల్లో అడ్మిషన్ దొరకాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్సీ శంకర్ నాయక్‌ను సన్మానించిన నూతన

### ఎస్సీ,ఎస్టీ, బీసీ హెచ్డబ్లుఓలు

**మిర్యాలగూడ నవభూమి జూన్ 28:-** మిర్యాలగూడ డివిజన్ పరిధి లోని నూతనంగా నియామకమైన ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహ సంక్షేమాధికారులు యూనియన్ రాష్ట్ర కోశాధికారి బైరబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్సి కేతావత్ శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధి లోని వసతి గృహ సంక్షేమాధికారులు సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమాధికారులు వెంకటేశ్వర్లు, నుస్రత్ అలీ, శేఖర్రెడ్డి, జానిమియా, సతీష్, సోమరాజు, నరేష్, సంధ్యారాణి, మంగమ్మ, పార్వతి, స్వాతి, సీతా,రామకృష్ణ, రాకేష్, హరీష్, తరుణ్ , మధు ఉన్నారు. అనంతరం మిర్యాలగూడ ఒన్ టౌన్ సిఐ మోతిరామ్, మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ లను మర్యాదపూర్వకంగా కలసి మొక్కలను అందజేశారు.



# ఈసీ వాగులో ఇసుక దోపిడీ

- అటువైపు కన్నెత్తిచూడని రెవెన్యూ అధికారులు
- వాల్టా చట్టానికి తూట్లు యథేచ్ఛగా తవ్వకాలు
- హెచ్చరించిన ఆగని ఇసుక తవ్వకాలు
- నామమాత్రపు చర్యలు ఆగని తవ్వకాలు





**చేవెళ్ల, ప్రతినిధి, జూన్ 28 నవభూమి** :షాబాద్ మండలంలో ఈసి వాగులో రాత్రి 9 గంటలకే ఇసుక ట్రాక్టర్లు జాతరను తలపిస్తున్నాయి. ఎవ్వరికి అనుమతి ఉండదు.. ఏ అధికారి కూడా ఇదేమిటని ప్రశ్నించి చర్యలు తీసుకోరు. దీంతో అక్రమార్కుల ఆగడాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. మండలంలో ఈసి వాగును పూర్తిగా ఖాళీ చేస్తూ సహజ సంపదను లూటీ చేస్తున్నారు. ఇసుక అక్రమార్కులకు జేబులు నింపే కల్పతరువుగా మారింది. ఇంత జరుగుతున్నా అడ్డు చెప్పాల్సిన రెవెన్యూ అధికారులకు, ఆర్ ఐ, ఎమ్మార్వోకు పిర్యాదు చేసిన స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపించడం గమనార్హం.హెచ్చరించిన ఆగని ఇసుక తవ్వకాలు ఇసుక దోపిడీని సహించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నా..ఇసుక దొంగలకు అవేవీ పట్టనట్లు దోపిడీకి తెగబడుతున్నారు. ఈసి వాగులో దృశ్యాలు చూస్తే అధికారుల పర్యవేక్షణ కొరబడిందని చెప్పక తప్పదు. పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, టిప్పర్లతో ప్రతి రోజు ఈసి వాగు జాతరను తలపిస్తుంది. మండల పరిధి రుద్రారం సమీపంలోని పోతుగుండ్లను అడ్డాగా చేసుకుని ఇసుక డంప్ చేసి టిప్పర్లతో సమీప గ్రామాలకు తరలిస్తున్నారు. సాయంత్రమే వాగులో ట్రాక్టర్లు చక్కర్లు కొడుతూ వాగులోని ఇసుకను కాలువ పైన పెద్ద ఎత్తున డంపు చేస్తున్నారు. పోతుగుండ్లు బ్రిడ్జ్ కింద రాత్రిల్లో ఈసి వాగును అక్రమార్కులు చెరపడుతున్నారు. నాగరగూడ, పోతుగల్, ఎట్లఎర్రవల్లి, తాళపల్లి గ్రామాలకు చెందిన టిప్పర్లు, ట్రాక్టర్లలో ఇసుకను సమీప గ్రామాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందజేయాలనే సంకల్పానికి ఇసుక దొంగలు తూట్లు పొడుస్తున్నారు. అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తంతు అధికారులకు తెలిసిన పట్టించుకోరనే ఆరోపణలు ఉన్నాయి.ఈసీ వాగులో ఇసుక కనుమరుగయ్యే ప్రమాదం అక్రమార్కుల ధనార్జనకు వాగులు తమ సహజత్వాన్ని కోల్పోతుండగా, ఆయా పరీవాహకాల్లో ఉండే గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపో తున్నాయి. చాలా గ్రామాలు, గ్రామాలలో యాసంగి పంటకు నీరు అందకుండా పోతోంది. వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తూ యథేచ్ఛగా ఇసుక తరలిస్తుండ టంతో రానున్న రోజుల్లో అల్లవాడ, తాళపల్లి, రుద్రారం, గుండాల, ఎర్రవల్లి, పలు గ్రామాల రైతులు గడ్డుకాలం ఎదుర్కొవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. కొంత మంది ఇసుకను వచ్చే వానాకాంలో సొమ్ము చేసుకోవడానికి భారీ సంఖ్యలో డంప్ చేసుకుంటున్నారని సమాచారం. అయితే ఇసుకను అక్రమార్కులు తరలిస్తుండటంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లకు సైతం ఇసుక దొరికే పరిస్థితి లేదంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి ఇలాఖాలో మో'డల్లే'నా?

- అలంకారప్రాయంగా వసతి గృహ నిర్మాణం
- ఏళ్లు గడిచిన పూర్తికాని వైనం
- పట్టించుకోని పాలకులు



**మహాముత్తారం జూన్ 28 నవభూమి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రస్తుతం మంథని నియోజకవర్గంలోని వెనుకబడిన మారుమూల ప్రాంతం మహాముత్తారం. మండలంలోని దొబ్బలపాడు గ్రామంలో 2013-14వ సంవత్సరంలో ప్రభుత్వం మోడల్ స్కూల్ పాఠశాలను ప్రారంభించింది. అదే సంవత్సరంలో విద్యార్థులకు హాస్టల్ వసతి సౌకర్యం ఉండాలని కొన్ని కోట్ల నిధులతో హాస్టల్ భవన నిర్మాణం ప్రారంభించింది. ఈ భవన నిర్మాణం ప్రారంభించి 10 సంవత్సరాలు అయినా ఇంకా పూర్తి కాకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ భవన నిర్మాణం లో ముగ్గురు గుత్తేదారులు కాంట్రాక్టు పట్టి మారినట్టుగా సమాచారం. ఈ పది సంవత్సరాల కాలంలో గుత్తేదారులే మంజూరైన నిధులు మింగేశారా? లేదా బడ్జెట్ లేక నిర్మాణం ఆగిపోయిందా? అనే కోణంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. ఈ భవన నిర్మాణం మధ్యలో ఆగిపోవడం వెనక ఎవరి హస్తం ఉందనేది? ప్రస్తుతం ప్రజల్లో చర్చనీయాంశమైంది. మంథని నియోజకవర్గంలోని ప్రతి మండలంలో ప్రతి మోడల్ స్కూల్ కు ఒక హాస్టల్ వసతి భవనం ఉంది. కానీ ఒక్క మహాముత్తారం మండలంలో లేదు. దొబ్బలపాడు మోడల్ స్కూల్లో విద్యార్థులు 6వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యను అభ్యసిస్తున్నారు. హాస్టల్ వసతి లేక విద్యార్థులు ఇంటి దగ్గర నుండి అప్ అండ్ డౌన్ చేస్తూ ప్రైవేట్ వాహనాలు కిరాయికి తీసుకొని వచ్చి చదువుకుంటున్నారు. ఇలా చాలామంది గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు అప్ అండ్ డౌన్ చేసే ఆర్థిక స్థోమత లేక మధ్యంతరంగా చదువులు మానేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మారుమూల పల్లెలు, గ్రామాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్షగా మారిందని విద్యావంతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మోడల్ స్కూల్ కి హాస్టల్ వసతి సౌకర్యం కల్పిస్తే పేద విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు కంపాస్ బాక్సులు, దుప్పట్లు, దుస్తులు, నాణ్యమైన విద్య అందుతాయని తల్లిదండ్రులు కోరుతున్నారు. వాటితోపాటు విద్యార్థులకు ప్రయాణ చార్జీలు తప్పుతాయని, చదువు మీద ఏకగ్రత కలుగుతుందని అంటున్నారు. తక్షణమే నిర్మాణంలో ఆగిపోయిన దొబ్బలపాడు మోడల్ స్కూల్ హాస్టల్ భవన నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి



**పెద్దపల్లిటౌన్, నవభూమి:-** జిల్లా ఆసుపత్రికి వచ్చే రోగులకు తగినసేవలు అందించాలని, ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. జిల్లా ఆసుపత్రి పనితీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆసుపత్రికి ప్రజాప్రతినిధులు, ప్రజల్లో మంచిపేరు వచ్చిందని, విశ్వాసం నిలబెట్టుకునేలా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. టిఫా స్కానింగ్ సౌకర్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని గర్భిణులు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, గర్భిణుల ను మొదటి నుంచీ సాధారణ ప్రసవాల వైపు ప్రోత్సహించాలన్నారు. చిన్నపిల్లల వైద్య విభాగంలో అందుతున్న వైద్య సేవల గురించి చర్చించి కలెక్టర్ పలు సూచనలు చేశారు. డయాగ్నొస్టిక్ హబ్ వద్ద శాంపిల్ తీసుకున్న తర్వాత గంట లోపు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ఆర్‌బీఎస్‌కే వైద్య బృందం విద్యార్థుల ఆరోగ్యం నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఔట్ పేషెంట్ సంఖ్య పెరిగేందుకు కృషిచేయాలన్నారు. 24 గంటల పాటు పేషెంట్ కేర్ సరిగ్గా ఉండేలా చూడాలని, ఆసుపత్రిలో పారిశుధ్య నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఫైల్ క్లియర్ చేయాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో డీసీహెచ్‌వో డాక్టర్ శ్రీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్నప్రసన్న కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.సీఆర్‌పీ విధులను పకడ్బందీగా నిర్వహించాలి పెద్దపల్లి కల్చరల్: సీఆర్‌పీ విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత విద్యాశాఖ అధికారులు, సీఆర్‌పీలతో విద్యాశాఖ వర్క్ అడ్జెస్ట్‌మెంట్, పాఠశాలల నిర్వహణపై శుక్రవారం సమీక్షించారు. సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్‌మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు అందుబాటులో ఉండాలని, ఉన్నత పాఠశాలలో అన్ని సబ్జెక్టుల టీచర్లు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట కార్యక్రమం ద్వారా పెరిగిన విద్యార్థుల సంఖ్య అనుగుణంగా అదనపు తరగతుల నిర్మాణం కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. క్లస్టర్ రిసోర్స్ పర్సన్(సీఆర్‌పీ)నిబంధనల ప్రకారం వారి విధులను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు లోటు ఉంటే జాబితా అందించాలన్నారు. వారానికి ఒకరోజు విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను పరిశీలించాలని సూచించారు. మండల కేంద్రాల్లోని భవిత కేంద్రాలను సైతం సీఆర్‌పీలు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జీసీడీవో కవిత, ఎస్‌వో మల్లేష్, పీఎం షేక్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పుస్తకాల విక్రయంపై ముదురుతున్న వివాదం

**అయిజ నవభూమి:-** అయిజ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో విక్రయిస్తున్న పుస్తకాల విక్రయాల వివాదం రోజురోజుకూ ముదురుతున్నది.విద్యార్థి సంఘాల ఆందోళనతో ప్రైవేటు పాఠశాలల్లో పుస్తక విక్రయ కేంద్రాలను అధికారులు సీజ్ చేశారు. తీవ్ర వాగ్వాదాల మధ్య ఈ ఘటన శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు చేరిం ది. పట్టణంలోని మరో ప్రైవేటు పాఠశాల వారు ఓ ప్రైవేటు దుకాణంలో పుస్తకాలను విక్రయిస్తున్నారన్న సమాచారంతో శుక్రవా రం విద్యార్థి సంఘాల నాయకులు అక్కడికి చే రుకున్నారు. విషయాన్ని ఎంఈవో దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో కార్యాలయ సిబ్బందిని పంపి న ఎంఈవో, కొంత సమయం తర్వాత అక్కడికి చేరుకున్నారు. పాఠశాల యాజమాన్యం తో మా ట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ క్రమంలో నే కృష్ణవేణి పాఠశాల బస్సు డ్రైవర్లు కొందరు అక్కడికి వచ్చి మేము తాగి వాహనాలు నడుపున్నట్లు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు. మీ వద్ద ఆధారాలు ఉన్నాయా? అని విద్యార్థి సంఘాల నాయకులను ప్రశ్నించారు. ఈ క్ర మంలో తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. అస భ్యకరమైన పదజాలంతో ఒకరిపై ఒకరు చేయి చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఎంఈవో కార్యాలయ సిబ్బంది సర్దిచెప్పటంతో వివాదం సద్దుమణిగింది. తమపై పాఠశాల యాజమా న్యాలు దాడులకు ప్రోత్సహిస్తున్నాయని పోలీసు లకు ఫిర్యాదు చేశామని ప్రగతిశీల విద్యార్థి యువజన సంఘం జిల్లా కార్యదర్శి హరీశ్ తెలిపారు.

## మున్సిపల్ పరిధిలో తాగు నీటి సరఫరా, పారిశుధ్యంపై ఖచ్చిత పర్యవేక్షణ చేయాలి

### ఫిర్యాదులు రాకుండా చూడాలి

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్








**మిర్యాలగూడ నవభూమి, జూన్ 28:-** మిర్యాలగూడ పట్టణంలోని అన్ని వార్డులలో తాగు నీటి సరఫరా, పారిశుధ్యం ఖచ్చితంగా పర్యవేక్షించాలని, శ్రద్ధ చూపాలని, ఫిర్యాదులు రాకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కోరారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత శనివారం మున్సిపల్ అధికారులు, సిబ్బంది, వార్డు ఆఫీసర్ల పరిచయ, అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న వర్షా కాలంలో పాత భవనాలు శిథిలమై కూలిపోయే దశలో ఉన్న వాటిని గుర్తించాలన్నారు. మిర్యాలగూడ పట్టణంలో శిథిలావస్థకు గురైన 50 ఏళ్ల పురాతన భవనాలు గుర్తించి భవన యజమానులకు నోటీసులు ఇవ్వాలని వారు నిర్ణీత సమయంలో కూల్చకుంటే కూల్చి వేసే పనులు చేపట్టాలని ఆదేశించారు. వర్షాల వల్ల ముంపుకు గురయ్యే ప్రాంతాలు, చీకట్లో ఉన్న ప్రాంతాలను గుర్తించి వీధి విద్యుత్ దీపాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక ప్రతి రోజు అభివృద్ధి జరుగుతున్న తీరును వివరించాలని కోరారు. ఆస్తీ పన్ను, ట్రేడ్ లైసెన్స్ పన్ను ఖచ్చితంగా వసూలు చేయాలని, లే అవుట్ రెగ్యులరైజెషన్ స్కీంను సమర్థవంతంగా చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణలు పాల్గొన్నారు.

## ప్రజలేదుకొంటున్న సమస్యలు పరిష్కరించాలని..

### మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌కు బిజెపి వినతిపత్రం



**మిర్యాలగూడ నవభూమి జూన్ 28:-** మిర్యాలగూడ మున్సిపల్ పరిధిలోని నాలుగో వార్డు, 16వ వార్డు ప్రజా సమస్యలపై బిజెపి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ కు వినతి పత్రం అందజేశారు.ఈదులగూడెం భరత్ నగర్ కాలనీ వెనుక కొన్ని ప్రాంతాలలో ఇప్పటివరకు సాగర్ వాటర్ పైప్లైన్ కనెక్షన్లు చాలా కుటుంబాలకు ఇవ్వలేదన్నారు. తక్షణమే అసంపూర్తిగా ఉన్న పైప్లైన్ కనెక్షన్ ను పొడిగించాలన్నారు. ఈదులగూడ హౌసింగ్ బోర్డ్, మయూరి నగర్, గొల్లగూడ ప్రాంతాలలో రోడ్ల వెంట చెట్లు పెరిగి ప్రజలు తీవ్ర అసౌకర్యం చెందుతున్నారు తక్షణమే రోడ్ల వెంట చెట్లను శుభ్రం చేయవలసిందిగా కోరారు.హౌసింగ్ బోర్డ్ బిజెపి ఆఫీస్ ముందు రోడ్లో అండర్ గ్రౌండ్ పైప్ లైన్ నీరు బయటకి వచ్చి రోడ్డుపై చేరుతున్నాయని తక్షణమే సమస్యలను పరిష్కరించాలని మిర్యాలగూడ ఒన్ టౌన్ బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు.కార్యక్రమంలో బిజెపి ఒన్ టౌన్ అధ్యక్షులు బంటుగిరి ప్రధాన కార్యదర్శులు కొంగర వెంకటరమణ, మూల రాజిరెడ్డి పాల్గొన్నారు.

## టిఎస్ జేఏ ఆత్మకూర్ (ఎస్) మండల అధ్యక్షులుగా కొండా రవి నియామకం

**పెన్‌పహాడ్ ప్రతినిధి జూన్ 28 (నవభూమి)** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ (టీఎస్ జేఏ ) ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షులుగా యంగ్ ఇండియా న్యూస్ తెలుగు జర్నలిస్టు కొండా రవి నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరి రాష్ట్ర కమిటీ సభ్యులు శనివారం మధ్యాహ్నం సూర్యాపేట జిల్లా కేంద్రంలో గల అసోసియేషన్ కార్యాలయంలో ఈ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరి యాదగిరికి అదేవిధంగా రాష్ట్ర కమిటీ ఉమ్మడి జిల్లా కమిటీ, సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ అభివృద్ధి కోసం రాష్ట్రంలో ఉన్న జర్నలిస్టుల సంక్షేమం కోసం అసోసియేషన్ నియవ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని తెలిపారు.



నవభూమి
www.navabhoomi.in
8 | హైదరాబాద్ | ఆదివారం | 29, జూన్,2025

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి



**భూపాలపల్లి,జూన్ 28, నవభూమి ప్రతినిధి:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్ లో నిర్మాణ దశలో ఉన్న చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు జారీ చేసారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా సుమారు 40 వేల ఎకరాలకు సాగునీరు అందనుందని అన్నారు. శనివారం రోజు ఐడిఓసీ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిన్న కాళేశ్వరం పనులలో పురోగతి లేక పోవడం శోచనీయం అని అన్నారు.ఇరిగేషన్,రెవెన్యూ, ఫారెస్ట్ శాఖలు సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించారు.ప్రధానంగా చెరువులు,కాలువల ఆధునీకరణ,పంపు హౌస్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు.భూ సేకరణ సమస్యలు ఉన్న గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి గ్రామస్థులతో తీర్మానం తీసుకోవాలని, సమస్యలు లేని ప్రాంతాల్లో వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశించారు.అదనంగా సోమవారం నుండి అధికారులు గ్రామాల్లో పర్యటించి పనుల పురోగతిని అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,డీఎఫ్ఓ నవీన్ రెడ్డి, ఇరిగేషన్ ఈఈ సూర్యప్రకాశ్,మెగా కంపెనీ ప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి ఉదయం 10 నుండి ఒంటి గంట వరకు ఇండస్ట్రియల్ -2 పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**మిర్యాలగూడ నవభూమి జూన్ 28:-** ఈ నెల 29 ఆది వారం మిర్యాలగూడ మండలం యాద్గారపల్లి గ్రామంలో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చే 33కేవీ లైన్ ఏర్పాటు పనులు చేస్తున్నందున ఇండస్ట్రియల్- 2 ఫీడర్ పరిధి లో ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ రూరల్ విద్యుత్ ఎఇ బి.అమర్ సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## ధన్వాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బోడిగే రాజవీరు గౌడ్



**కాటారం,జూన్ 28 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లోని 24 గ్రామ పంచాయతీ లలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుల ఎన్నికల హడావుడి శనివారం రోజున ప్రారంభించారు.ఈ మేరకు శనివారం రోజు కాటారం మండలం దన్వాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బోడిగే రాజీర్ ది ఒకే ఒక దరఖాస్తు రావడంతో బోడిగే రాజీర్ ను ధన్వాడ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా ఎన్నికల అబ్జర్వర్ దబ్బేట రాజేష్ ఆమోదించారు. ఈ ఎన్నికలను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిత ప్రకాష్ రెడ్డి,జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి,లింగాజీల ఆదేశాల మేరకు నిర్వహించినట్లు ధన్వాడ ఎలక్షన్ కు ఎన్నికల ఇంచార్జి అయిన ధబ్బేట రాజేష్ తెలిపాడు. అధ్యక్షునిగా ఎన్నికైన రాజవీర్ మాట్లాడుతూ..నా ఏకగ్రీవ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేశాడు.ధన్వాడ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కష్టపడుతానని పేర్కొన్నాడు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య ఇంజనీర్లను దేశానికి అందిస్తాం



**నల్లగొండ, నవభూమి:-** నైపుణ్యాలు కలిగిన ఇంజనీర్లను దేశానికి అందించేలా కృషి చేస్తామని ఎంజీయూ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన అన్నారు. నల్లగొండ జిల్లా కేంద్ర సమీపంలోని ఎంజీయూలో శుక్రవారం ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ఆవిష్కరణల ప్రదర్శనను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. నైపుణ్యాలు కలిగిన మానవవనరుల ఉత్పత్తి లక్ష్యంగా స్థాపించిన ఎంజీ యూనివర్శిటీ లక్ష్యం దిశగా పయనానికి నేటి వైజ్ఞానిక ప్రదర్శన నిదర్శనమన్నారు. విద్యార్థులు తమ అధ్యాపకుల ప్రోత్సాహంతో చేసిన ఆవిష్కరణలు వారి సున్నితత్వానికి, సామాజిక స్పృహకు నిదర్శనమన్నారు. విశ్వ విద్యాలయ రూ. 3. 5లక్షల ఆర్థిక సహకారంతో ఎనిమిది మంది విద్యార్థుల సామర్థ్యం కలిగిన సోలార్ క్యాంపస్ కారును రూపొందించడం హర్షించదగ్గ విషయమన్నారు. నాలుగు గంటలు పూర్తి చార్జింగ్‌తో 90 కిలోమీటర్ల వరకు ప్రయాణించవచ్చున్నారు. అధునాత వాహనాల్లో ఉండే సౌకర్యాలను కల్పించడంలో విద్యార్థులు పడిన తపన స్పష్టంగా కనిపిస్తోందన్నారు. క్యాంపస్ కారుతో పాటు ఆటోమెటిక్ ఫ్లోర్‌క్లీనర్, వాయిస్ కంట్రోల్ స్మార్ట్ డస్ట్‌బిన, ఫొటోగ్రఫిక్ క్లాక్, వీసీఆర్ బేస్డ్ రిఫ్రిజేటర్, ఎమర్జెన్సీ అలర్ట్‌సిస్టమ్, ఆటోమెటిక్ కూలర్ కంట్రోల్ సిస్టమ్, ఎలక్ట్రిక్ స్కూటర్, సోలార్ గ్రాస్ కట్టర్, అంబులెన్స డ్రైవర్స్ ఉపయోగించే సిగ్నలింగ్, ఎలక్ట్రిక్ స్కూటర్ వంటి ప్రాజెక్టులను రూపకల్పన చేశారన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ.సుధారాణి, ఇనస్ట్రక్టర్ డ్రైవర్ ఆకుల రవి, డీన ఆచార్య రేఖ, మౌనిక, అవినాష్, జయంతి, నాగరాజు, మానేశ్వర్‌రావు, జ్యోతిరాణి, శ్రీనివాసతో పాటు విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

## విత్తన పత్తి రైతులకు న్యాయం చేయండి

**గద్వాల-నవభూమి:-** జిల్లా లో సీడ్ పత్తి సాగు చేస్తున్న రైతులకు సరైన న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకో వాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్‌కుమార్ కోరారు, రైతులు, పోరా ట సమితి నాయకులతో కలిసి శుక్రవారం కలెక్ట ర్ బీఎం సంతోష్‌కు వినతిపత్రం ఇచ్చారు. చట్టప్రకారం జీవోటీ ఫలితాల్లో పూర్తి బాధ్యత వహించాల్సింది కంపెనీలదేనని, ఫెయిల్ అయి న వాటికి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. దశాబ్దాల తరబడి నాణ్యమైన సీడ్ పత్తిని సాగుచేస్తున్న రైతులకు దళారులు, కంపెనీలు కు మ్మక్కై అడుగడుగునా చేస్తున్న మోసాన్ని కలెక్ట ర్‌కు వివరించారు. గత ఏడాది పండించిన సీడ్‌కు సైతం ఇప్పటివరకు చెల్లింపు జరపకుండా వేధిస్తున్నట్లు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. నాణ్యత ఉండి ఉత్తీర్ణత పొందిన విత్తనాలను సైతం ఫెయిల్ అయ్యాయంటూ రైతులను మోసగించి వారిపై అప్పుల భారం మోపడమేగాన అనేక మంది రైతుల వద్ద ఆర్గనైజర్లు భూములు లాక్కున్నారన్నారు. రైతులకు, కూలీలకు ఉపాధి కల్పిస్తున్నామంటూ వారిని నమ్మించి తాము మాత్రం కోట్లు గడిస్తున్న ఆర్గనైజర్లు రైతులను మాత్రం నిండా ముంచుతున్నారన్నారు. నూత న విత్తన చట్టం ద్వారా రైతులకు న్యాయం జ రిగేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మాట్లాడిన రంజిత్‌కుమార్, ఆర్గనైజ ర్లు, కంపెనీల మోసాలకు జిల్లా అధికారులు అడ్డుకట్ట వేయకపోతే రైతులతో కలిసి రాష్ట్ర రా జధాని వరకు పాదయాత్ర చేపట్టి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తెస్తామన్నారు.

## వినూత్నం.. మత్తు వదిలించడమే లక్ష్యం



**సూర్యాపేట నవభూమి:-** మత్తు పదార్థాల నిర్మూలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందుకోసం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ఏర్పాటుచేసి చర్యలు తీసుకుంటోంది. మత్తును అంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చింది. అయితే ప్రభుత్వ ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్ మాత్రం ఒక అడుగు ముందుకేసి మత్తు పదార్థాల నిర్మూలనకు తనవంతుగా కృషి చేస్తున్నాడు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మం డలం తడకమళ్ల గ్రామానికి చెందిన ప్రభాకర్ ప్రస్తుతం సూర్యాపేటలో ఉంటున్నాడు. సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరె ంట్ల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఎవరో ఏదో అనుకుంటారని అనుకోకుండా తనద్వారా మత్తు పదార్థాలు వాడే వారిలో కొంతైనా మార్పు వస్తే చాలనుకున్నాడు.నల్లని చొక్కా, పుర్రెల దండ...ప్రభాకర్ తన ప్రచారానికి వినూత్న మార్గాన్ని ఎంచుకున్నారు. చెప్పే విషయం అందరికీ తెలిసిందే కావడంతో విషయం పట్ల ఆకర్షణ కోసం వినూత్నంగా సిద్ధమవుతారు. నల్లని చొక్కా, దానిపై నో డ్రగ్స్, సేవ్ లైవ్ స్లోగన, మెడలో పుర్రెలతో కూడిన దండ, చేతిలో మైక్, నెత్తిన టోపీ, కళ్లజోడు పెట్టుకుని ప్రజలు గుమిగూడే ప్రదేశాలకు వెళ్తాడు. మత్తు పదార్థాలతో అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తాడు. సొంతంగా కరపత్రాలను ముందింపజేసి వాటిని పంపిణీ చేస్తుంటారు. సూర్యాపేట పట్టణంతో పాటు సమీప మండలాల్లోని గ్రామాలు, ఇతర జిల్లాల్లో కూడా అవగాహన కల్పిస్తున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి మత్తు పదర్థాల నిర్మూలనకు తనవంతుగా కృషి చేస్తున్నారు.కలచివేసిన మిత్రుడి మృతి ఖమ్మంలో టీటీసీ కోర్సును అభ్యసించే సమయంలో తోటి మిత్రుడు ఒకరు ధూమపానానికి బానిసయ్యాడు. దాంతో ఆరోగ్యం చెడిపోతుందని చెప్పినా పట్టించుకోకపోవడంతో అనారోగ్యం బారిన పడి మృతి చెందాడు. మిత్రుడి మృతితో తీవ్రంగా కలతచెందిన ప్రభాకర్ తన మిత్రుడి మాదిరిగా సమాజంలో మత్తుతో మరెవరు మృతి చెందవద్దని భావించాడు. అందుకోసం తనవంతుగా కొందరిలోనైనా మార్పు వస్తుందని గ్రహించి తనవంతుగా వినూత్నంగా మత్తు పదార్థాలపై ప్రచారం చేస్తున్నారు.మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు మత్తు పదార్థాల వినియోగం ఇటీవల పెరిగింది. పట్టణాలతో పాటు గ్రామాల్లోనూ గంజాయి విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో విద్యార్థులు, యువత అలవాటు పడి విలువైన జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలను ప్రజలకు వివరిస్తే కొందరిలోనైనా మార్పు వస్తుందనే నమ్మకం. కొన్ని నెలలుగా జిల్లాతో పాటు ఇతర జిల్లాల్లోనూ తీరిక సమయంలో అవగాహన కల్పిస్తున్నా.

## పోడు పట్టాలు ఇచ్చేది ఎప్పుడో?



**మంచిర్యాల, నవభూమి:-** పోడు రైతులకు పట్టాలు ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వం హయాంలో కొంతమందికి పోడు పట్టాలిచ్చినప్పటికీ అది సంపూర్ణం కాకపోవడంతో అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దశాబ్దాల తరబడి హక్కు పత్రాల కోసం ఆదివాసీలు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు. అటవీ భూములపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి హక్కు పత్రాలు అందజేయడం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుందని ఆశపడ్డ రైతులకు ఆశనిపాతమే మిగిలింది. అర్హులైన గిరిజనులు, గిరిజనేతరులకు హక్కు పత్రాలు జారీ చేసేందుకు పంచాయతీ, రెవెన్యూ, అటవీ, ఐటీడీఏ అధికారుల సమన్వయంతో పోడు భూముల పరిష్కారానికి అవసరమైన మార్గదర్శకాలను గత ప్రభుత్వ హయాంలో రూపొందించారు. ఈ విషయమై గ్రామ, మండల, డివిజన్ స్థాయిలో అటవీ హక్కుల కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు సైతం చేపట్టారు. గ్రామాల వారీగా క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అనతరం అర్హులను గుర్తించి హక్కులు కల్పించనున్నట్లు రెండు సంవత్సరాల క్రితం అధికారులు ప్రకటించారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఇప్పటి వరకు పోడు పట్టాల అంశం మళ్లీ ప్రస్తావనకు రాలేదు.ఆర్వోఎఫ్ఆర్ చట్టం ప్రాతిపదికన...అటవీ హక్కుల గుర్తింపు చట్టం (ఆర్వోఎఫ్ఆర్) ప్రాతిపదికన అర్హులైన వారికి పోడు భూములకు హక్కు పత్రాలు జారీ చేయాలని నిర్ణయించారు. 29 డిసెంబరు 2006 నుంచి ఆర్వోఎఫ్ఆర్ చట్టం అమల్లోకి రాగా 1930 నుంచి సాగు చేస్తున్న గిరిజనేతరులు, 2005కు ముందు నుంచి సాగులో ఉన్న గిరిజనులకు మాత్రమే హక్కు పత్రాలు పొందే వెసులుబాటు ఉంది. పోడు సమస్యను పరిష్కరించి 2005 నాటికి సాగులో ఉన్నవారిని గుర్తించేందుకు శాస్త్రీయ పద్ధతిలో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లాలోని 14 మండలాల్లోని 93 గ్రామాల్లో మొత్తం 33,418.19 ఎకరాల పోడు భూములు ఉన్నాయి. వీటిలో గిరిజనులకు చెందినవి 13,587.37 ఎకరాలు కాగా మిగతా 19,830.22 ఎకరాల్లో గిరిజనేతరులు సాగు చేసుకుంటున్నారు. పోడు పట్టాల కోసం 2022 నవంబరు 8న ధరఖాస్తు ప్రక్రియ ప్రారంభం కాగా అదే నెల 20న ముగిసింది. గడువు ముగిసే సమయానికి జిల్లావ్యాప్తంగా మొత్తం 11,877 దరఖాస్తులు రాగా, దరఖాస్తు దారుల్లో 4,460 మంది గిరిజనులు, 7,427 మంది గిరిజనేతరులు ఉన్నారు. తొలిదఫా 1,847 మంది ఎంపిక...పోడు పట్టాలు జారీ చేసేందుకు తొలి దఫాలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,847 మందిని అర్హులుగా గుర్తించారు. మొత్తం 11,877 మంది పోడు పట్టాలకు దరఖాస్తు చేసుకోగా, అర్హులైన ఆదివాసీ రైతులను మాత్రమే పరిగణలోకి తీసుకున్నారు. తొలి దఫాలో ఆయా మండలాలకు చెందిన.. లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు మొత్తం 3,821.64 ఎకరాల భూమిని కూడా గుర్తించగా 2023 జూన్ 30న అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. పోడు పట్టాలు ఇచ్చేందుకు దరఖాస్తుదారుల్లో అతి తక్కువ మందిని ఎంపిక చేయడంతో ఆందోళనలు మొదలయ్యాయి. తొలి దఫాలో చెన్నూరు నియోజక వర్గంలో 602, బెల్లంపల్లి నియోజకవర్గంలో 904 పైచిలుకు మంది, మంచిర్యాల నియోజకవర్గంలో ఐదుగురు, ఖానాపూర్ నియోజక వర్గంలోని జన్నారం మండలంలో 311 మంది, సిర్పూర్ నియోజకవర్గంలో (జిల్లాలోని కన్నెపెల్లి, భీమిని మండలాల పరిధిలో కొన్ని గ్రామపంచాయతీలు) 25 మందిని అర్హులుగా గుర్తించి హక్కు పత్రాలు జారీ చేశారు. మిగతా అర్హులకు రెండో దఫాలో అందజేస్తామని ప్రకటించినా...అది కార్యరూపం దాల్చలేదు. గిరిజనేతరులకు మోక్షం లభించేనా...? అటవీ హక్కుల చట్టం ప్రకారం గిరిజనేతర కుటుంబాలకు గరిష్టంగా పదెకరాలకు పట్టాలు ఇవ్వనున్నట్లు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందుకోసం విదివిధానాలు కూడా రూపొందించింది. గిరిజనేతరులు మూడు తరాలు (కనీసం 75 ఏళ్లు) సాగులో ఉంటేనే అటవీ హక్కు పత్రాలు జారీ చేస్తామని ప్రకటించింది. సదరు కుటుంబాలు 2005కు ముందు ఎన్ని ఎకరాలు సాగులో ఉన్నా...వారు ఇక మీదట పది ఎకరాలు మాత్రమే వినియోగించుకోవాలనే నిబంధన విధించింది. అంతకంటే ఎక్కువ సంఖ్యలో ఉన్న వారి వద్ద మిగిలిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కూడా నిర్ణయించింది. అయితే అధికారులు ప్రకటించిన అర్హుల జాబితాలో గిరిజనేతరులు లేకపోవడంతో అసలు తమకు పట్టాలు వస్తాయో...లేదోనన్న సందేహంలో ఉండిపోయారు. పోడు పట్టాలకు జిల్లావ్యాప్తంగా 7,427 మంది గిరిజనేతరులు దరఖాస్తు చేసుకున్నారు. పట్టాలు ఇచ్చేందుకు సర్వేలు కూడా జరిపిన ప్రభుత్వం ఆర్వోఎఫ్ఆర్ చట్టం కింద తమను పరిగణలోకి తీసుకోకపోవడంతో వారంతా నిరాశా నిస్పృహల్లో మునిగిపోయారు. ఇదిలా ఉండగా, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన పోడు రైతులకు హక్కు పత్రాలు ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ విషయమై రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క సైతం పలుమార్లు ప్రకటన చేశారు. అయితే ఏడాదిన్నర గడిచినా పోడు రైతులకు పట్టాల జారీకి మోక్షం కలగడం లేదు.

## ఆక్రమణలు తొలగేదెన్నడో?



**పెద్దపల్లి నవభూమి:-** జిల్లాలో గల శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు లోపల 70 ఎకరాల భూములు కబ్జాకు గురైనట్లు అధికారులు గుర్తించినా కూడా ఆక్రమణలకు తొలగించడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఆక్రమణలకు తొలగించాలని ఇరవైరోజుల క్రితమే జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినా కూడా కిందిస్థాయి అధికారులు తొలగించడంలేదు. చేపల పెంపకం మాత్రం యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు చేపలు పడుతూ మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 20వ తేదీన ఆం?ధ్రజ్యోతి జిల్లా ఎడిషన్‌లో 'ఎల్లంపల్లిలో భూములు కబ్జా' 200 ఎకరాల్లో చేపల చెరువుల ఏర్పాటు అనే శీర్షికన అక్రమార్కుల అక్రమ బాగోతాన్ని వెలుగులోకి తీసుకువచ్చింది. దీనిపై స్పందించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష రెవెన్యూ, నీటిపారుదల, సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో జాయింట్ సర్వేకు ఆదేశించారు. దీంతో నీటిపారుదల శాఖాధికారులు దాదాపు పదిరోజుల పాటు సర్వే చేశారు.ప్రాజెక్టు బ్యాక్ వాటర్ పరి?ధిలోని పొట్యాల, అకెనపల్లి, ముర్మూర్ పరిధిలో ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వెలుపల రైతులకు చెందిన భూములను లీజుకు తీసుకుని ప్రాజెక్టు బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోకి అక్రమంగా చొచ్చుకుని లోపలికి వెళ్లి అక్రమంగా చేపల చెరువులను నిర్మించినట్లుగా గుర్తించారు. అక్రమంగా విద్యుత్‌ను వాడుకోవడంతో పాటు ఎఫ్‌టీఎల్‌కు అడ్డుగా కట్టలు వేసి, ప్రాజెక్టులోకి పైపులైన్లు వేసి నీటిని అక్రమంగా తోడుతున్నట్లు గుర్తించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు భూములను ఆక్రమించారని అంతర్గాం పోలీస్ స్టేషన్‌లో కేసుల నమోదుకు ఫిర్యాదు కూడా చేశారు. కానీ ఇది తమ పని కాదంటే తమది కాదని ఒకరిపై ఒకరు నెపం నెట్టేసుకున్నారు. ఈ వ్యవహారంపై కొన్ని రోజులుగా చేష్టలుడిగి చూస్తున్న అధికార యంత్రాంగం తీరుపై విమర్శలు వెల్లువెత్తడంతో ఆరు నెలల తర్వాత అధికారుల్లో చలనం వచ్చింది. ఈ నెల 4వ తేదీన అదనపు కలెక్టర్ డి వేణు, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్, నీటిపారుదల శాఖాధికారులు శ్రీపాద ఎల్లంపల్లిని సందర్శించి అక్రమంగా నిర్మించిన చేపల చెరువులను పరిశీలించారు. అనుమతులు లేకుండా చేపల చెరువులను నిర్మించారని, 70 ఎకరాల ప్రాజెక్టు భూములను కబ్జా చేసినట్లుగా సర్వే ద్వారా గుర్తించామని, విద్యుత్ చౌర్యానికి గురైనట్లు గుర్తించామని అదనపు కలెక్టర్ వేణు ప్రకటించారు. ఆక్రమణలను తొలగించి భూములను స్వాధీనం చేసుకోవాలని నీటిపారుదల శాఖాధికారులను ఆదేశించారు. అలాగే ప్రాజెక్టు నుంచి నీటిని లిఫ్ట్ చేస్తున్న మోటార్లను నిలిపివేయాలని ఎన్‌పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములను కబ్జా చేసిన చేపల చెరువులు నిర్మించిన వారిపై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని ప్రకటించారు. కానీ ఇప్పటి వరకు సంబంధిత అధికారులు కబ్జాకు గురైన ప్రాజెక్టు భూముల్లో అక్రమంగా నిర్మించిన చేపల చెరువులను తొలగించకుండా చోద్యం చూస్తున్నారు. సాక్షాత్తు కలెక్టర్, అదనపు కలెక్టర్లు కబ్జాలను తొలగించాలని ఆదేశించినా కూడా ఇరవై రోజులైనా వాటిని స్వాధీనం చేసుకోకపోవడంతో అక్రమార్కులు యథేచ్ఛగా చేపలను పట్టి బహిరంగ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

## డ్రగ్స్‌రహిత జిల్లా కోసం కృషి చేద్దాం

**గద్వాల నవభూమి:-** జోగులాంబ గద్వాలను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చి దిద్దేందుకు పౌరులంతా బాధ్యతగా కృషి చేయాలని కలెక్టర్ బీఎం సంతోష్ పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా, అంతర్జాతీయ వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా గురువారం పట్టణంలోని మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక కృష్ణవేణి చౌరస్తా వద్ద ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ పచ్చజెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. పాతబస్టాండ్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మా ట్లాడిన కలెక్టర్, పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాలు, మదకద్రవ్యాల నిరోధక కమిటీలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలన్నారు.ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మాదకద్రవ్యాల ని ర్మూలనలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావా లన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమశాఖ అధికారి సునంద, డీఎంహెచ్‌వో సిద్ధప్ప, డీఎస్పీ మొగిలయ్య, ఎక్సైజ్, పోలీస్, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.




## ఉత్కంఠకు తెర

**కరీంనగర్ నవభూమి:-** కరీంనగర్ నగరపాలక సంస్థలో ఇటీవల విలీనమైన కొత్తపల్లి మున్సిపాలిటీతో పాటు మల్కాపూర్, చింతకుంట, గోపాల్‌పూర్, దుర్శేడ్, బొమ్మకల్ గ్రామా లను కలిపి 66 డివిజన్లుగా వార్డుల పునర్విభజన చేస్తూ హద్దులతో కూడిన తుది జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. మొదటి డివిజన్ ఆరెపల్లి, 66 చివరి డివిజన్‌గా ప్రధాన కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం సీడీఎంఏ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు. నగరపాలక సంస్థలో శివారు గ్రామాలను విలీనం చేయడంతో ప్రస్తుతమున్న 60 డివిజన్లను 66 డివిజన్లు చేసిన ప్రభుత్వం ఈ నెల మొదటి వారంలో వార్డుల పునర్విభజనకు నోటిఫికేషన్ జారీ చేసింది. 66 డివిజన్లతో కూడిన ముసాయిదా జాబితాను అధికారులు తయారు చేయగా ఆ జాబితా పూర్తిగా తప్పుల తడకగా, నిబంధనలకు విరుద్ధంగా తయారు చేశారని దీంతో ఇటు ప్రజలకు, అటు పరిపాలనాపరంగా ఉద్యోగులకు ఇబ్బందులు కలుగుతాయని అధికార, ప్రతిపక్ష పార్టీలతోపాటు చాలామంది అభ్యంతరాలు వ్యక్తం చేశారు.వెల్లువెత్తిన అభ్యంతరాలు 246 మంది ముసాయిదా జాబితాలోని డివిజన్లలో తప్పులు దొర్లాయని, వాటిని సవరించి తుది జాబితాను విడుదల చేయాలంటూ ఆర్జీలు పెట్టుకున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఎంఐఎంతో కుమ్మక్కై డివిజన్ల పునర్విభజన చేయించిందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించగా, బీజేపీ కూడా ఎంఐఎంకు లబ్ధి చేకూర్చేందుకు కాంగ్రెస్ నిబంధనలకు విరుద్ధంగా వార్డుల పునర్విభజనకు సహకరించిందని విమర్శించింది. మరోవైపు ఎంఐఎం కూడా రాజకీయ లబ్ధి కోసం విమర్శలు చేస్తున్నారని, ముసాయిదా జాబితాలోని తప్పులను సవరించి వార్డుల పునర్విభజన చేయాలంటూ అధికారులను కోరింది. బీఆర్ఎస్ నాయకులు తప్పులను సవరించకుంటే కోర్టును ఆశ్రయిస్తామని కూడా హెచ్చరిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఇలా వివిధ పార్టీలకు చెందిన నాయకులతో పాటు కార్పొరేటర్లుగా పోటీ చేయాలనుకుంటున్న ఔత్సాహికులు, దళిత సంఘాల నాయకులు, విలీన గ్రామాల నాయకులు కూడా ముసాయిదా జాబితాపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పమేలా సత్పతి ఆదేశాల మేరకు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మున్సిపల్ టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను పరిశీలించి తప్పులు లేకుండా క్షేత్రస్థాయికి వెళ్లి తుది జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. అభ్యంతరాలను పరిగణలోకి తీసుకున్న అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి విచారణ జరపడమే కాకుండా అభ్యంతరాలు వ్యక్తం చేసిన వారి నుంచి కూడా సమాచారం తీసుకున్నారు. తుది జాబితాను తయారు చేసి ఈ నెల 19న కలెక్టర్ ఆమోదంతో ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 30 మున్సిపాలిటీలకు సంబంధించిన వార్డుల పునర్విభజనకు సంబంధించిన తుది జాబితాలను పరిశీలన చేసి ఈ నెల 21న తుది జా బితాలను ప్రకటిస్తామని ముందుగా పేర్కొన్నారు. దీంతో ఈ నెల 21 నుంచి తుది జాబితా కోసం ఔత్సాహిక అభ్యర్థులు, రాజకీయ పార్టీల నాయకులు నిరీక్షించారు. చివరకు ఎట్టకేలకు శుక్రవారం రాత్రి సీడీఎంఏ వార్డుల పునర్విభజన తుది జాబితాను విడుదల చేశారు. అయితే ఈ జాబితాలో ఒక్కో డివిజన్‌కు సంబంధించిన ఉత్తరం నుంచి హద్దులను ప్రారంభించి దక్షిణం, తూర్పు, పడమ రగా ఇంటి నెంబర్లను పేర్కొంటూ డివిజన్లను ప్రకటించింది. అయితే కాలనీల పేర్లను ప్రకటించక పోవడంతో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నది. ముసాయిదాలోని తప్పొప్పులను, లోపాలను సవరించి తుది జాబితాను తయారు చేశారో, లేదో అన్నది త్వరలో తేలిపోనుంది



# న్యూస్ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య... పూర్ణచందర్ రావు సంచలన లేఖ

**హైదరాబాద్-నవభూమి జూన్ 28:-** ప్రముఖ యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్య కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న పూర్ణచందర్ మౌనం వీడారు. స్వేచ్ఛ మరణానికి తానే కారణమంటూ ఆమె తల్లిదండ్రులు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో, ఆయన మీడియాకు ఒక బహిరంగ లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో ఆయన పలు సంచలన విషయాలను వెల్లడిస్తూ, స్వేచ్ఛ జీవితంలోని విషాద కోణాలను, ఆమెకు తనతో ఉన్న సంబంధాన్ని వివరించారు. తనపై వస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఆపడానికే ఈ నిజాలు చెప్పాల్సి వస్తోందని ఆయన పేర్కొన్నారు.

2009 నుంచి స్నేహం, కానీ దగ్గరైంది 2020లోనే

స్వేచ్ఛ తనకు 2009 నుంచి తెలుసని, ఇద్దరూ కలిసి టీ-న్యూస్‌లో పనిచేసేటప్పుడు మంచి స్నేహితులమని పూర్ణచందర్ తెలిపారు. ఆ సమయంలో స్వేచ్ఛ తన వ్యక్తిగత విషయాలను పంచుకునేదని గుర్తుచేసుకున్నారు. అయితే, 2020 నుంచే తమ మధ్య సాన్నిహిత్యం పెరిగిన మాట వాస్తవమని ఆయన అంగీకరించారు. రెండు విడాకుల తర్వాత తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడుతున్న స్వేచ్ఛకు తాను అండగా నిలిచానని వివరించారు.



## మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల మంజూరు

**మిర్యాలగూడ నవభూమి జూన్ 28:-** మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు విశ్వసనీయ అధికార వర్గాల ద్వారా తెలిసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పజి వైద్య కళాశాల లేకపోగా నల్లగొండ, లసూర్యాపేటలో మెడికల్ కాలేజీలు ఉండగా మిర్యాలగూడకు పోస్టు గ్రాడ్యుయేషన్ మెడికల్ మంజూరు చేయడంతో మిర్యాలగూడ నియోజకవర్గం ప్రజల హర్షం ప్రకటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉన్నత వైద్య విద్యతో అభివృద్ధిలో దూసుకు పోయే అవకాశాలున్నాయి.మంజూరు పట్ల బంజారా ఉద్యోగుల సంఘం హర్షం

మిర్యాలగూడకు పీజీ వైద్య కళాశాల మంజూరు కావడం పట్ల బంజారా ఉద్యోగుల సంఘం కన్వీనర్ ఎం.దశార్థనాయక హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లాలో మొట్టమొదటి సారి పీజీ వైద్య కళాశాల మంజూరు అయింది.దీంతో మిర్యాలగూడ పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన అత్యున్నతమైన, అన్ని రకాల వైద్యం లభించబోతుందని చెప్పారు. పీజీ వైద్య కళాశాల మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ,ఉమ్మడి జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. పీజీ వైద్య కళాశాల మంజూరు చేయించేందుకు కృషి చేసిన మిర్యాలగూడ ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి, ఎంఎల్సి కేతవత్ శంకర్ నాయక్ లకు అభినందనలు తెలిపారు.

## దినకర్మలో పాల్గొన్న బిజెపి నాయకులు



**మహాముత్తారం జూన్ 28 నవభూమి:** మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామం లో బీజేపీ నాయకులు పిల్లి తిరుపతి తల్లి దశ దిన కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి, నివాళు లు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్, మండల బిజెపి పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ లు ముత్యాల రాజు, కల్వచర్ల రాజు, డాక్టర్ రఫీ, నరేష్,రమేష్, వంశీ,నితిన్, కిషోర్ మీ, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరిని కలిసిన కామిరెడ్డి నాని పలువురు నాయకులు

**దెందులూరు జూన్ 28 నవభూమి** ఎన్నికల్లో గెలిచేందుకు అమలు చేయలేని హామీలు ఇచ్చి అమలు హామీలు చేయకుండా ఏదో చేసినట్లు టిడిపి కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తుందని దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గం లోని పెదవేగి మండలం కొండలరావు పాలెం లోని ఆయన నివాసంలో దెందులూరు మండలం వైసీపీ అధ్యక్షుడు , మరియు ఏలూరు జిల్లా యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కామిరెడ్డి నాని పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు దెందులూరు మాజీ ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి నీ మర్యాద పూర్వకం గా కలిసిశారు. ఈ సందర్భంగా అబ్బాయి చౌదరి పార్టీ నాయకులకు కార్యకర్తలకు కూటమి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ఇబ్బందులు గురి చేసిన భయపడవద్దని ధైర్యంగా ఎదుర్కొందామని రాబోయేది జగనన్న ప్రభుత్వమని అన్నారు. అబ్బయ్య చౌదరి పలువురు దెందులూరు మండల వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. కలుసుకున్నారు

## బెయేర్షెబా మినిస్ట్రీస్ వారు నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు

### వీరభద్రపురంలో ఉపవాస పండుగలు

**దెందులూరు జూన్ 28 నవభూమి** ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు యందు భయభక్తులు కలిగి ఆధ్యాత్మిక చింతనతో మంచి మార్గంలో దేవునికి ఇష్టమైన రీతిలో జీవనం కొనసాగించాలని ప్రముఖ దైవజనులు దెందులూరు మండలం సోమవారపు పాడు పంచాయతీ పరిధిలోని వీరభద్రపురం బెయేర్షెబా ప్రార్థన మందిరం బ్రదర్ కే సల్మాన్ రాజు అన్నారు.బెయేర్షెబా మినిస్ట్రీస్ అధినేత బ్రదర్ సాల్మన్ రాజు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 50 రోజుల ఉపవాస పండుగలు ఈ ఉపవాస పండుగలు జూన్ 27 తారీకు నుండి ఆగస్టు 15 వరకు ఏలూరు ప్రార్థనా మందిరం నందు జరుగును. ఈ ఉపవాస పండుగలకు రెండు తెలుగు రాష్ట్రాలలో నుండి అనేక మంది క్రైస్తవ విశ్వాసులతో పాటు దేశ విదేశాల నుండి అనేకమంది దైవజనులు పాల్గొంటారు. ఈ పండుగలలో వాక్యోపదేశం చేయించి రోగుల కొరకు వ్యాధిగ్రస్తుల కొరకు సమస్యల్లో ఉన్న వారి కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు దూరప్రాంతాల నుంచి వచ్చి వారు కొరకు వారికి ఏ విధమైన అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయించారు. ఈ వేడుకల గురించి బ్రదర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తు ప్రేమను తెలుసుకొని క్రీస్తు మార్గంలో జీవించాలని కోరుకున్నారు. ఈ వేడుకలకు బెయేర్షెబా మినిస్ట్రీస్ లో పనిచేస్తున్న దైవజనులు మరియు విశ్వాసులు దూర ప్రాంతంలో నుంచి వచ్చే వారికోసం ప్రత్యేక ఏర్పాట్లను చేస్తారు

## ఉప తహసిల్దార్‌గా ఎం.రాజా నియామకం

**మాడుగుల జూన్ 29 నవభూమి :** మాడుగుల మండలం ఉప తహసీల్దార్ గా ఎం.రాజా శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన చీడికాడ మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ ఉప తహసిల్దార్ గా పనిచేసిన లక్ష్మయ్య ఇదే కార్యాలయం లో ఎన్నికల డి టి గా బాధ్యతలు అప్పగించారు. కొద్దిరోజుల్లో ఈయనకు తహసీల్దార్ గా పదోన్నతి రానుంది. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఉప తహసీల్దార్ రాజా కు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలియజేసారు.ఈ

# ఘనంగా మాజీ ప్రధానికి నివాళులు

**మిర్యాలగూడ నవభూమి జూన్ 28:-** భారతదేశం ఈరోజు వెలిగిపోతుందంటే అందుకు కారణం పీవీ నరసింహారావు అని పలువురు వక్తలు కొని యాడారు. శనివారం స్థానిక సబ్ జైలు రోడ్డు లోని శ్రీ వినాయక స్వామి దేవాలయంలో జరిగిన పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. సభాధ్యక్షులు పులి కృష్ణమూర్తి మాట్లాడుతూ దేశం అభివృద్ధికి పీవీ నరసింహారావు తెచ్చిన సంస్కరణలు మూలమని అన్నారు. మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం గౌరవ అధ్యక్షుడు తడకమళ్ళ రామచంద్రరావు మాట్లాడుతూ బహు భాషా కోవిదుడు మైనార్టీ ప్రభుత్వము పూర్తిగా నడిపిన పివి అని తెలిపారు. కొప్పోలు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈరోజు టీవీలు, రేడియోలు సెల్ ఫోన్లు ఆధునిక యుగం వచ్చిందంటే అందుకు కారణం పీవీ అని కొనియాడారు. న్యాయవాది గూడూరు శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ ఖ్యాతిని ప్రపంచ నలుమూలల తెలియజేసిన వ్యక్తి పివి అని అన్నారు బోయినపల్లి వెంకటరమణారావు మాట్లాడుతూ పలు సంస్కరణలకు మూలపురుషుడు పీవీ నరసింహారావు అని పేర్కొన్నారు. చెన్నూరు రంగారావు మాట్లాడుతూ పివీతో తనకు కుటుంబ అనుబంధం ఉన్నదని పేర్కొన్నారు. ఆయన రాసిన సహస్రపాని, వెయ్యి పడగల నవలలు ప్రపంచానికి ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పేర్కొన్నారు. పివి నరసింహారావుకు కవులన్న, కళాకారులన్న విపరీతమైన గౌరవమని హుజూర్నగర్ నియోజకవర్గంలో కే.ఎల్.రావు రచించిన పద్య నాటక పోటీలను ప్రత్యక్షంగా వీక్షించిన మహానేరుడన్నారు. బ్రాహ్మణ సంఘం మహిళా నాయకురాలు సుజిత మాట్లాడుతూ దేశానికి పలు సంస్కరణలు



ప్రవేశపెట్టిన మహావ్యక్తని చెప్పారు. ప్రజాలహరి అసోసియేట్ ఎడిటర్ చిట్యాల వెంకటరమణ మాట్లాడుతూ గొప్ప దార్శనికుడు, మహానేత పివి అని తెలిపారు. మామిడాల రామ్మోహన్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలు పివి బహుభాషా ప్రజ్ఞను గుర్తించి కీర్తిస్తున్నాయన్నారు. ప్రజాలహరి ఎడిటర్ చిట్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ భారతదేశం ప్రపంచంలో సూపర్ పవర్ దేశంగా ఉన్నదంటే అందుకు పివియే కారణమన్నారు. దేశంలో ప్రైవేటు ప్రపంచీకరణ బీజం వేసిన మహనీయుడన్నారు. కార్యక్రమంలో మధురాంతకం సుధాకర్ శర్మ, తంగిరాల నాగేంద్ర శర్మ, చెన్నూరు రవికుమార్, పులిజాల వాసుదేవరావు, నాగులపాటి ప్రభాకర్, నాగులపాటి సుధాకర్ పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి

# అన్ని విధాలా సన్నద్ధం కావాలి

- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, జూన్ 28 : నవభూమి** ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన పెన్షన్ల పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీకి సంబంధించిన మరియు సివిల్ సప్లయిస్ సన్నద్ధతపై డిఆర్డీఏ పిడి, డిఎస్ఓ, సివిల్ సప్లయిస్ డిఎం, ఎల్డిఎం, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, బ్యాంకు నోడల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, సిఎస్డిటిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద జూలై 1వ తేదీన ఉదయం 7 గంటలకి పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం 30వ తేదీకల్లా బ్యాంకుల నుంచి నగదు విత్ డ్రా చేసుకోవాలన్నారు. ఇందుకు సంబంధించి బ్యాంకర్లతో మానిటర్ చేసి ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఎల్డీఎంని ఆదేశించారు. లబ్ధిదారులకు నమస్కారం చేస్తూ మంచి మాటలతో పలకరించి ఆడియో వినిపించి పెన్షన్లను అందజేయాలన్నారు. పెన్షన్ల పంపిణీ కోసం నియోజకవర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలన్నారు. పెన్షన్ల పంపిణీకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని, అందులో నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్తగా పెన్షన్లను పంపిణీ చేయాలన్నారు. ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి పెన్షన్ల పంపిణీ చేపట్టేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. పంపిణీ కానీ అన్ పెయిడ్ పెన్షన్లను రెండు రోజుల్లో బ్యాంకుకు తిరిగి కట్టాలన్నారు.సివిల్ సప్లయిస్ సంబంధించి అన్ని ఎఫ్.పి షాపులకు పెండింగ్ లేకుండా రేషన్ సరుకులను వెంటనే అందజేయాలన్నారు. 65 సంవత్సరాలు పైబడిన వారికి, వికలాంగులకు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ పంపిణీ చేసే ప్రకియను శనివారంలోపు 40



శాతం పూర్తి చేయాలని, 30వ తేదీలోపు పూర్తిగా అందించాలన్నారు. సివిల్ సప్లయిస్ అంశాలకు సంబంధించి ఏపీ సేవా సర్వీసెస్ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మెంబర్ డిలీషన్ ఇన్ రైస్ కార్డ్, కరెక్షన్ ఆఫ్ రాంగ్ ఆధార్ సీడింగ్, రైస్ కార్డ్ యూనిట్స్ ఈ-కేవైసీ, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఒకటో తేదీన ఎఫ్.పి షాపుల ద్వారా రేషన్ పంపిణీ చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఏ పిడి శైలజ, ఎల్డిఎం నరేష్ రెడ్డి, డిఎస్ఓ వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ఎవర్ని రీకాలింగ్ చేయాలో ప్రజలకు బాగా తెలుసు

- వైసీపీ రీకాలింగ్ మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందన
- మేము ఇచ్చిన హామీలు నెరవేర్చాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తాం
- మీరు ప్రజల వద్దకు వెళ్తే వారే బుద్ధి చెప్తారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి

**అనంతపురం జూన్ 28 నవభూమి** ఎవర్ని రీకాలింగ్ చేయాలి ఎవర్ని ఎక్కడుంచాలన్నది ప్రజలకు బాగా తెలుసునని అందుకే మీకు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. వైసీపీ నాయకులు చేపట్టిన రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమంపై ఆయన తీవ్రంగా స్పందించారు. మేము ఎన్నికల ముందు ఏం హామీలు ఇచ్చాము ఏవి నెరవేరుస్తున్నామన్నది మాకు స్పష్టత ఉందని అలాగే ప్రజలకు కూడా బాగా తెలుసునని ఎమ్మెల్యే కామెంట్ చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తొలి ఐదు సంతకాలు కీలకమైన హామీలు నెరవేర్చేలా చేశారన్నారు. ఇందులో మెగా డీఎస్సీ, అన్న క్యాంటీన్ పునఃప్రారంభం, పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు వంటి వాటిని అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. జూన్ 12 నుంచి తల్లికి వందనం పథకం కూడా అమలు చేస్తున్నామని.. అలాగే అన్నదాత సుఖీభవ, ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటివి కూడా అమలు కాబోతున్నాయన్నారు. ఇవన్నీ తట్టుకోలేక రీకాలింగ్ అంటూ కొత్త నాటకాలకు వైసీపీ నాయకులు తెర లేపారన్నారు. సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రాభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. మేము ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలుగుతున్నామని అదే మీరు కుట్రలతో ప్రజల వద్దకు వెళ్తే వారే మీకు



తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఓ వైపు పరామర్శల పేరుతో జగన్ రెడ్డి సొంత పార్టీ కార్యకర్తలను బలి తీసుకుంటున్నారని ఇంకోవైపు ఆ పార్టీ నాయకులు గతంలో చేసిన తప్పులకు వరుసగా జైలు బాట పడుతున్నారని దగ్గుపాటి విమర్శలు చేశారు. ప్రజల్లో రోజు రోజుకీ మరింత పలుచన అవుతున్నామనే భావనతో ప్రభుత్వంపై ఏదో ?ఒక దుష్ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో రీకాల్ అంటున్నా రన్నారు.ప్రజలు వీటిని తిప్పికొట్టాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపునిచ్చారు.

# విద్యుత్ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన

### చేసిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి

**నెల్లూరు,జూన్ 28,(నవభూమి)::** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని పాతవెల్లంటి గ్రామంలో 3 కోట్ల 11లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని.. విద్యుత్ శాఖ అధికారులు,స్థానిక నాయకులతో కలిసి నూతన విద్యుత్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఒకటికి మూడుసార్లు ఏకధాటిగా తనను భారీ మెజారిటీతో గెలిపించి,కుటుంబ సభ్యుడిగా నెల్లూరు రూరల్ నియోజకవర్గం ప్రజలందరూ ఆదరించారన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పట్ల ఆ విశ్వాసం తనకు,తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ఎప్పుడూ ఉంటుందన్నారు.ఎన్నికలు ఉన్నా,లేకున్నా నిరంతరం ప్రజలమధ్యనే తాను,తన తమ్ముడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ఉంటామన్నారు. శంకుస్థాపన చేసిన 60 రోజుల్లో పూర్తిచేసి, గొల్లకందుకూరు,నజ్జావురం,కందమూరు, కొత్తవెల్లంటి,పాతవెల్లంటి గ్రామ ప్రజలకు అంతరాయం లేని నాణ్యమైన కరెంటు 5 గ్రామాల ప్రజలకు అందుతుందన్నారు.నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి ఏ పని అడిగిన వెంటనే అనుమతులు ఇస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలపక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు,తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటకరంగఅభివృద్ధికి సేకరించిన స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, జులై 28 (నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సర్వ్యాట్ దేవా లయ టూరిజంను ప్రసాద్ స్కీం కింద అమలు చేసేం దుకు యోచన చేస్తున్న ట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్ల డించారు. శనివారం మామిడి కుదురు మండలం పాశర్లపూడి గ్రామం లో గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఆహ్లాదకరంగా ఉండేటట్లు పర్యాటక రంగ అభివృద్ధికై స్థల సేకరణ కై గుర్తించిన స్థలాన్ని ఆయన పరిశీలించారు ఇప్పటికే పర్యాటక రంగ అభివృద్ధికై కొంతమేర స్థలాన్ని కేటా యించడం జరిగిందని దానికి అనుబంధంగా మరింత విస్తరించాలనే కోణంలో స్థల సేకరణకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్ల డించారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో కె మాధవి, తాహ సిల్దార్ సునీల్ కుమార్, ఎంపీడీవో భవాని, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఏఎంసి డైరెక్టర్లు



**దెందులూరు జూన్ 28 నవభూమి** దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా తమను ఎంపిక చేసిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ క జీవితాంతం రుణపడి ఉంటామని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన డైరెక్టర్లు గా ఎంపికైన డైరెక్టర్లు దెందులూరు ఎమ్మెల్యే చందన ప్రభాకర్కు కృతజ్ఞతలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షులు మోత్కూరి నాని బాబు లతో కలిసి దెందులూరు మండలంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన రామరావుగూడెం శివారు మలక చర్ల గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత బాలిన కామేశ్వరరావు సతీమణి బాలిన కుమారి, చల్ల చింతలపూడి గ్రామపంచాయతీ కొత్త కమ్మవారి గూడెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుసులూరి ప్రసాద్, సీతంపేట మాజీ ఎంపీటీసీ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎంపికైన వైవాక సత్యనారాయణ రాజా, గాలాయగూడెం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు గా ఎంపికైన మద్దాల దయానందరాజు, సోమవరపుపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ మహిళా నాయకురాలు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లు జ్యోతి లు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లుగా ఎన్నికైన సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ క బొకేనా అందజేసి కృతజ్ఞతలు తెలిపారు .దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని ని కలిసి ప్రత్యేకమైన ధన్యవాదాలు టిడిపి ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు తెలియజేశారు .దెందులూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు ఈ సందర్భంగా వారికి బొకే అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి నాగన్న బోయిన సత్యనారాయణ, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బొడ్డేటి మోహన్ బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత సంపంగి వేణుగోపాల తిలక్, గారపాటి కొండయ్య చౌదరి, ఇప్పిలి వెంకటేశ్వరరావు, టిడిపి సీనియర్ నాయకులు తూంపాటి ఆంజనేయులు, పుసులూరి యుగంధర్, నాలుగు మండలాల నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు టిడిపి కూటమి నాయకులు ఉన్నారు

## గోపన్నపాలెం హై స్కూల్‌కు వాటర్ ఫిల్టర్ బహుకరించిన వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు

**దెందులూరు జూన్ 28 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో వైద్యం, విద్య ,అభివృద్ధి ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ విశేషమైన సేవలు అందిస్తుందని వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్. గడ్డం పవన్ కుమార్, జాయింట్ సెక్రటరీ చెక్క మోహన్ కుమార్, రీజనల్ సెక్రటరీ రావిపూడి పద్మావతి అన్నారు. దెందులూరు మండలం గోపన్నపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ ఆధ్వర్యంలో వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో వందమంది గోపన్నపాలెం విద్యార్థులకు గోపన్నపాలెం వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ప్రెసిడెంట్ ప్రభాకర్ కార్యదర్శి కొప్పిడి శీను సభ్యులు సుబ్బారావు జగదీష్ పసుమర్తి శ్రీను ఆధ్వర్యంలో 100 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం హెచ్ఎం డాక్టర్ మరీదు మనోహర్ కు 16000 విలువచేసే త్రాగునీటి వాటర్ ఫిల్టర్ ను వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ సభ్యులు హెచ్ఎం మనోహరకు వాటర్ ఫిల్టర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వాసవి క్లబ్ సభ్యులు.వాసవి క్లబ్, చలవాది సుబ్బారావు ,జగదీష్ సభ్యులు పాల్గొన్నారు

